# యాక్సిడెంట్



కాసుల ప్రతాప్‌రెడ్డి

అతనెప్పుడు వచ్చినా తుఫానులా వచ్చేవాడు. తలుపు తట్టడానికి వేళాపాలా వుండేది కాదు. వెళ్లిపోయేటప్పుడు చెప్పేవాడు కాదు. వస్తూ వస్తూ బోలెడు కబుర్లు మోసుకొచ్చేవాడు. మా ఆవిడకు ఆమె పుట్టింటి కబుర్లు తేవడానికి వున్న ఒకే ఒక వ్యక్తి అతను. అందుకని, మా ఆవిడ అతనెప్పుడొచ్చినా విసుక్కునేది కాదు. దానికి తోడు, అతనికి వండి పెట్టాల్సిన అవసరం కూడా వుండేది కాదు.

ఇంట్లో అడుగు పెట్టగానే నా లుంగీ ఒకటి తీసుకొని కట్టుకునేవాడు. ఒంటి మీది బట్టలు తీసి ఉతుక్కుని ఆరేసుకునేవాడు. తల స్నానం చేసి గిన్నెలన్నీ ఓసారి చూసి, వండిన అన్నం లేకపోతే తానే వండుకుని తినేవాడు. రాత్రిళ్లు వచ్చినప్పుడు మేం తలుపు తీసి మా గదిలోకి వెళ్లిపోయి మా మానాన మేం నిద్రపోయేవాళ్లం. అన్నం ఉడికే వరకు ఏదో పుస్తకం తీసి చదువుకునేవాడు.

హైదరాబాద్‌లో తన పని అంటూ ఏదీ వుండేది కాదు. వాళ్ల ఊర్లో ఎవరికేమైనా తీసుకొచ్చి ఆసుపత్రిలో చేర్చేవాడు. దాదాపు ఇందుకోసమే అతను హైదరాబాద్ వచ్చేవాడు. ఆస్పత్రుల్లో వున్న వాళ్ల కోసం అప్పుడప్పుడు మా ఇంటి నుంచే టిఫిన్లు మోసుకెళ్లేవాడు. ఇదంతా నాకు ఒక్కోసారి చిరాకు వేసేది, ఎవరి కోసమో ఇంత కష్టపడాలా అని. ఒకసారి అడిగేశాను-"ఎందుకు వాళ్ల కోసం ఇంత కష్టపడతావ్?"అని. వాళ్లకు నేను తప్ప ఎవరూ లేరు. ఆ వూళ్లో కాస్త చదువు కున్న వాడిని, లోకజ్ఞానం వున్న వాణ్ని నేనే. నేను చేయకపోతే ఎవరు చేస్తారు?" అని చెప్పాడు. అతని పిచ్చి అతనిది అని వదిలేశాను. ఆదివారాలు కాస్త తీరికగా వుంటే అతనే మటన్ తెచ్చి, అతనే వండి మాకు పెట్టేవాడు. నాకన్నా చాలా పెద్దవాడు. నిజానికి, మా ఆవిడను నాకు కట్టబెట్టింది ఆయనే. మా ఆవిడ అతని భార్య చెల్లెలు. నా సంపాదన గురించి మా ఆవిడ ఆవేదన చెందినప్పుడు 'డబ్బులేం చేసుకుంటాం, పెద్ద బుజ్జీ! మీ ఆయన మంచి మనస్సుకు ఆయన్ను కూర్చుండబెట్టి సాకినా నష్టం లేదు' అనేవాడు. నాకన్నా పదిహేను, ఇరవై యేళ్ల పెద్దవాడైన అతను నాలో ఏం చూశాడో నాకిప్పటికీ తెలియదు. ఆ మాటలు నన్ను ఉబ్బించడానికి కాదని నాకు స్పష్టంగానే అర్థమవుతుండేది. ఎందుకంటే, ఆయన మా నుంచి ఏమీ ఆశించలేదు కూడా.

> ఓ సారి అర్థరాత్రి తలుపు తట్టి "నాకో సమస్య వచ్చింది" అన్నాడు. "అందరి సమస్యలు తీర్చే నీకు సమస్యేమిటి?" అన్నాను.
> "నీకు ఫలానా గ్రూప్ నక్సల్స్ సానుభూతిపరులు తెలుసు కదా?" అని అడిగాడు

జీవితంలో ఓడిపోతున్నానని నేను భయపడే ప్రతిసారీ నాకు ధైర్యాన్నిచ్చేవాడు.

డబ్బులన్నీ పోగొట్టుకున్నాడని అందరూ నన్ను దెప్పిపొడుస్తుంటే, వారిని వ్యతిరేకించేవాడు. నాకు జీవితంలో కాస్తంతా ధైర్యాన్నిచ్చిందంటే అతనే.

ఇతను కూడా అందరి లాగే ఒక ఊరి మనిషి అని అనుకున్నాను మొదట్లో. కాకపోతే, ఊరికి మాజీ సర్పంచ్. దాని వల్ల అతను సంపాదించిందేమైనా వుందా అంటే ఏమీ లేదు. తాతల నాటి బంగళాను కనీసం రిపేర్ చేయించే స్తోమత కూడా అతనికి లేదు. పైగా, ఊళ్లో ఎప్పుడూ కొట్లాటలు. ప్రత్యర్థుల నుంచి ప్రాణ భయం. స్థానిక ఎమ్మెల్యేకు మాత్రం అప్పుడు. ఆ ఎమ్మెల్యే వద్ద వున్న పలుకుబడిని అతను ఏనాడూ ఉపయోగించుకున్న పాపాన పోలేదు. 'నీకేం లాభమని ఇవన్నీ చేస్తావ్?' అని అడిగా ఓ రోజు. 'ఊరి జనం నన్ను ఊరుకోనీయదు. ఒకొకప్పుడు నాకూ అనిపిస్తుంటుంది, ప్రశాంతంగా వుండకూడదా అని. కానీ నా వల్ల కావడం లేదు' అన్నాడు.

చాలా కాలం దాకా అతని గురించి నాకు తెలిసింది అంతే. కానీ, ఆ తర్వాత ఒక్కో విషయం తెలుస్తుంటే ఈ మనిషి ఇట్లా వుండడమేమిటని అనుకున్నాను. విశ్వనాథ సత్యనారాయణ గురించి, శ్రీశ్రీ గురించి అనర్గళంగా మాట్లాడేవాడు, దాస్ క్యాపిటల్ దగ్గరి నుంచి తరిమెళ్ల నాగిరెడ్డి 'తాకట్టులో భారతదేశం' వరకు మాట్లాడేవాడు. బుచ్చిబాబు, గోపీచంద్, చలం నవలలన్నీ ఔపోసన పట్టాడు. తెలుగు సాహిత్యమే కాదు, తాత్విక దృష్టి కోణాలన్నీ చెప్పేవాడు అప్పుడప్పుడు. ఊరు క్రిష్ణానది ఒడ్డున. అక్కడ కృష్ణానది ఉధృత జలపాతం. నది దాటితే గుంటూరు జిల్లా. ఆవలి తీరం వెళ్లాలంటే చుట్టూ ఓ 30 కిలోమీటర్లు తిరిగి వెళ్లాలి. పడవలేసుకుంటే ఇట్లే ఆవతలి తీరం చేరుకోవచ్చు. గ్రామ కక్షలతో పాటు నక్సల్స్ జోరు. గుంటూరు జిల్లా నక్సలైట్లు నది దాటి ఇవతలికి వచ్చేవారు. "నక్సలైట్ల వల్ల ప్రాబ్లం ఏదీ రాదా?" అని అడిగాను ఓసారి. "వాళ్లతో నాకు పేచీ ఏమిటీ? నేను ఊరి ప్రజల కోసమే ఏదైనా చేసేది. రాజకీయాలను అడ్డం పెట్టుకుని నేను పైరవీలు చేయడం లేదు. డబ్బులు సంపాదించి మేడలు కట్టడంలేదు. నా పిల్లలు మిగతా వాళ్ల పిల్లల మాదిరిగానే వుంటారు" అన్నాడు.

"అంత మాత్రాన ప్రాబ్లమ్ రాకుండా పోతుందా? నువ్వు అధికార పార్టీలో వున్నావు" అన్నాను.

"ఓ రోజు నాదగ్గరికి వచ్చారు. నేను చాలా క్లియర్‌గా చెప్పాను వాళ్లకు- నేను ఉన్నంత వరకు ఈ ఊరిలోకి పోలీసులు అడుగు పెట్టరని, మీరు ఆయుధాలు ఇక్కడ ఉపయోగించాల్సిన అవసరం కూడా వుండదని చెప్పాను. దాంతో వాళ్ళు మీరు ఆర్గనైజ్ చేసుకుంటే మాకేం అభ్యంతరం లేదని వెళ్లిపోయారు" అని చెప్పాడు.

ఓ సారి అర్థరాత్రి తలుపు తట్టి "నాకో సమస్య వచ్చింది" అన్నాడు. "అందరి సమస్యలు తీర్చే నీకు సమస్యేమిటి?" అన్నాను.

"నీకు ఫలానా గ్రూప్ నక్సల్స్ సానుభూతిపరులు తెలుసు కదా?" అని అడిగాడు.

"నేను విలేకరిని కాబట్టి నాకు తెలుసు" అన్నాను.

"వాళ్లతో నీకొచ్చిన సమస్యేమిటి?" అని అడిగా.

అతను చెప్పడం ప్రారంభించాడు- "ఓ రోజు అర్థరాత్రి నక్సలైట్లు వచ్చి నన్ను డబ్బులడిగారు. లక్ష ఇవ్వమన్నారు. నేను లేవని చెప్పాను. అయినా వినలేదు. కావాలంటే బీరువా తాళాలిస్తా, ఏమైనా వుంటే తీసుకెళ్లండని చెప్పా. నా బ్యాంక్ ఖాతాలు కూడా వెరిఫై చేసుకోండని చెప్పా. కావాలంటే, పంటలు చేతికి రాగానే రండి, ఎంతో కొంత ఇస్తానని, ఊళ్లో మీరు చందాలు అడగాల్సిన అవసరం లేదని, పంటలు రాగానే అందరి వద్ద ఇచ్చినంతా తీసుకుని మీకిస్తానని చెప్పా. వెళ్లిపోయారు".

"భయం వేయలేదా?" అని అడిగా.

"భయమెందెకు?" ఎదురు ప్రశ్న వేశాడు.

"చేతుల్లో ఆయుధాలు..."

"చంపితే చంపుతారు. మీ వదిన సంగతి తెలుసు కదా, ఎవరికీ బెదరదు" అన్నాడు.

"అక్కను నువ్వే అలా తయారు చేశావ్. ఆమె రాత్రింబవళ్లు కష్టపడుతూ, నువ్వేం సంపాదించి పెట్టకపోయినా ఆమె నిన్నే సమర్థిస్తుంది, అదే నాకు

## కరీనా దశ తిరుగుతుందా?



కపూర్ కుటుంబం నుంచి వచ్చిన కరీనాకు కొత్త సంవత్సరం మంచి భవిష్యత్తు ను ఇస్తుందని అనుకుంటున్నారు. తొలి చిత్రం 'రెఫ్యూజీ' హిట్ కాకపోయినా వారసత్వంగా వచ్చిన అమ్మాయి కనుక సినిమాల్లో నిలదొక్కుకునే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది ఒకటీ రెండు చిత్రాల్లో సక్సెస్ అయితే ఆమె దశ తిరుగుతుందని బాలీవుడ్‌లో చెప్పుకుంటున్నారు.

ఆశ్చర్యం" అన్నది మా ఆవిడ.

అతను నవ్వి మాట్లాడడం మొదలు పెట్టాడు- "ఆ రోజు వెళ్లిపోయి మరో రోజు వచ్చారు. నన్ను బయటకు రమ్మన్నారు. వెళ్లాను. అప్పటికే ఊరి జనమంతా అక్కడ వున్నారు. నన్ను ఊరు విడిచి వెళ్లాలని అందరి ముందు చెప్పారు. వీరంతా వెళ్లమంటే వెళ్తానని చెప్పా"

"మీ వూరికి నక్సలైట్లు ఎలా వస్తారు?" అడిగింది మా ఆవిడ.

"పడవల్లో కృష్ణానది దాటి వస్తారు. ఆయన వెళ్లిపోతే మేమూ వెళ్లిపోతామని జనాలు చెప్పారు. ఎందుకని వారడిగారు. ఆయన చేసే సహాయం మీరు చేస్తే మేమే అతడ్ని వెళ్లిపోమ్మని చెప్తామని, ఆయన సిటీలో హాయిగా బతుకుతాడని చెప్పారు"

"నువ్వు వాళ్లకు చేసేదేమిటి?" అని అడిగా-



"నాకు కొంచెం వైద్యం వచ్చు. వారికి రోగం వచ్చినా, రొష్టు వచ్చినా నేనే నయం చేస్తా. నేను లేకుంటే మీ వదిన చేస్తుంది. మాతో చేత కాకపోతే హైదరాబాద్‌కు తీసుకొస్తాం. పోలీసుతో మాట్లాడాల్సి వచ్చినా, ఎమ్మార్వోతో మాట్లాడాల్సి వచ్చినా నేను వెళ్లాల్సిందే. వారికి తెలియని వ్యవహారాలు నేను చేసి పెడతా, అంతే" చెప్పాడు.

"ఆ వూరు వదిలేసేయండని నేను మొత్తుకుంటే కూడా వినడం లేదు" అంది మా ఆవిడ.

"పుట్టిన వూరును, కన్నతల్లిని వదులుకోవడం అంత సులభమా? పైగా నన్ను ఊరిజనం రానీయదు" అన్నాడు. "అసలు వాళ్లతో నీకొచ్చిన ప్రాబ్లం ఏమిటి?" అని అడిగా. "ప్రజాకంటకుడిగా మారిపోయిన ఇతడు వెళ్లిపోకపోతే చంపేస్తామని చెప్పారు" అని చెప్పి సన్నగా నవ్వాడు.

ఆ రాత్రి పడుకోమని చెప్పి మర్నాడు అతనితో పాటు లీగల్‌గా పనిచేస్తున్న పార్టీ నాయకుడి వద్దకు అతనితో పాటు వెళ్లాను. లీగల్ నాయకుడి ఇల్లు అతి మామూలుగా వుంది. రెండు గదులు కూర్చోవడానికి నాలుగు కుర్చీలు, పడుకోవడానికి ఓ మంచం ఇవతలి గదిలో, లోపలి గదిలో వంట సామాన్లు. నన్ను చూడగానే అతను పలకరింపుగా నవ్వాడు. నాతో పాటు వచ్చిన మా తోడల్లున్ని అనుమానంగా చూశాడు. పరిచయం చేసి-"తనకో సమస్య వచ్చింది" అని చెప్పా. నాతో పాటు వచ్చిన అతని వూరు పేరు చెప్పగానే- "మీరేనా, అంతిరెడ్డి అంటే..." అన్నాడా నాయకుడు. నక్సలైట్లను కలుసుకునే అవకాశం మాట అటుంచి వారిని చూసే అవకాశం కూడా వుండదని ఇతను చెప్పే మాటలు అబద్ధాలని నాకు తెలుసు. కానీ, ఇంత క్లియర్‌గా విషయాలన్నీ ఇక్కడికి చేరుతాయని నేను అనుకోలేదు.

"మీ విషయమంతా తెలుసు నాకు" అన్నాడు ఆ నాయకుడు.

"ఎంక్వయిరీ పెట్టి నాదేదైనా తప్పు వుంటే తేల్చండి. నేను చేసిన తప్పేం లేదు. నన్ను వూళ్లో నుంచి పొమ్మని, లేదంటే చంపేస్తామని అంటే ఎలా? నేను డబ్బులు ఇవ్వకపోవడమే నేరమా? అది కూడా చెప్పాను, పంటలు పండిన తర్వాత ఇస్తానని" అన్నాడు అంతిరెడ్డి.

"సరే, నేను మాట్లాడుతాను"అన్నాడు ఆ నాయకుడు.

అక్కడి నుంచి బయలు దేరి మరో నాయకుడి వద్దకు వెళ్లాం. అతను హైదరాబాద్‌కు, సూర్యాపేటకు మధ్య గల జాతీయ రహదారి మీద ఒక చిన్న టౌన్‌లో ప్రజా వైద్యశాల నడుపుతున్నాడు. అతను నాకు చాలా రోజులుగా తెలుసు. బైక్ మీద అక్కడికి బయలుదేరాం. మేం వెళ్లే సరికి అతను హడావిడిగా వున్నాడు. హైదరాబాద్‌లో వున్నప్పుడు చిన్న క్లినిక్ నడిపించే ఆ డాక్టర్ పెద్ద విశాలమైన స్థలం కొని అందులో ఆస్పత్రి కట్టాడు. చేయాల్సిన కొన్ని మార్పులు,చేర్పుల గురించి ఎవరికో వివరిస్తున్నాడు. నన్ను చూడగానే పలకరింపుగా నవ్వి ఆస్పత్రి అంతా చూపించాడు. అంతిరెడ్డిని పరిచయం చేసి- "పిహెచ్‌సి (ప్రైమరీ హెల్త్ సెంటర్)జాబ్ ఏం చేశావ్?" అని అడిగా.

"ఉంటుంది, అదెటు పోతుంది" అన్నాడు. నాతో పోలీసు ఆఫీసర్ అన్న మాటలు గుర్తొచ్చాయి- "ప్రజల కోసం పని చేస్తున్నామని అంటున్నారు. ఆ డాక్టర్ ఏం చేస్తున్నాడు? వారానికో సారి కూడా పిహెచ్‌సికి వెళ్లడు. పిహెచ్‌సిలకు వచ్చేదెవరు? పేద జనాలే కదా! వారికి వైద్యం చేయడం ప్రజాసేవ కాదా? ఏమైనా అంటే ప్రభుత్వం వేధిస్తోందని గొడవ" అన్నాడు. ఆ ఆఫీసర్ వద్ద నేనేం మాట్లాడలేదు.

తన గదిలోకి తీసికెళ్లి కూర్చోమన్నాడు. టీలు తెప్పిస్తే తాగాం. విషయం చెప్పాను. "నేను చెప్తే వాళ్లు వింటారా?" అన్నాడు డాక్టర్. "నీ విషయం నాకు తెలుసు. నేనేం ఫేవర్ అడగడం లేదు. అతని తప్పేదైనా వుంటే నేను ఇంత దూరం రాకనే పోయేవాడిని" అన్నాను. ప్రయత్నిస్తానని చెప్పాడు డాక్టర్. అంతిరెడ్డి అటుదటే ఊరికి వెళ్లిపోయాడు. నేను హైదరాబాద్ వచ్చేశాను.

మళ్ళీ నెల తర్వాత అనుకుంటా అంతిరెడ్డి ఇదివరకటి మాదిరిగానే రాత్రి వచ్చాడు. మనిషి బాగా నలిగిపోయినట్లు కనిపించాడు. బట్టలు మాసిపోయి వున్నాయి. జుట్టు రేగి వుంది. "అట్లాగున్నావేం, బావా?" అని అడిగింది మా ఆవిడ. "బాగానే వున్నాను కదా!" అని నవ్వాడు. అతను మనస్ఫూర్తిగా నవ్వలేదని నాకెందుకో అనిపించింది."అన్నం వుందో, లేదో చూడు. లేకుంటే వొండు" అని మా ఆవిడకు చెప్పి, అతనికి లుంగీ ఇచ్చి కట్టుకోమని చెప్పాను, లుంగీ కట్టుకుని ఎప్పటి లాగే బట్టలు ఉతుక్కుని స్నానం చేసి వచ్చి నా ఎదురుగా కూర్చున్నాడు. ఆయన ఇదివరకటి లాగా వుంటే అసలు మేం పట్టించుకునేవాళ్లం కాదు. ఏదో మార్పు కనిపించి అడుగుదామనే నేను కూర్చున్నాను.

**మళ్ళీ నెల తర్వాత అనుకుంటా అంతిరెడ్డి ఇదివరకటి మాదిరిగానే రాత్రి వచ్చాడు. మనిషి బాగా నలిగిపోయినట్లు కనిపించాడు. బట్టలు మాసిపోయి వున్నాయి. జుట్టు రేగి వుంది. "అట్లాగున్నావేం, బావా?" అని అడిగింది మా ఆవిడ. "బాగానే వున్నాను కదా!" అని నవ్వాడు. అతను మనస్ఫూర్తిగా నవ్వలేదని నాకెందుకో అనిపించింది**

"ఏమైంది?" అని అడిగా.

"వారం రోజుల నుంచి వాళ్లు నా వెంట పడుతున్నారు. నేను ఊళ్లో వుండడం లేదు. ఊళ్లోకి వెళ్లే పరిస్థితి లేదు" అని చెప్పాడు. నేను ఇంతగా చెప్పిన తర్వాత కూడా వినలేదన్న మాట. "వాళ్ల దగ్గరికి మారోసారి పోదామా?" అని అడిగాను.

"వాళ్లు పెద్ద దొంగలు" అన్నాడు. నాకు ఆశ్చర్యం వేసింది. వాళ్లు దొంగలా, కాదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు గానీ వారి చర్యలు అప్పుడప్పుడు నన్ను ఆశ్చర్యపెట్టిన మాట వాస్తవమే. నేను మాట్లాడలేకపోయాను.

"ఏం కాదులే, నువ్వేం బాధపడకు" అన్నాడు. మా ఇంట్లోనే చాలా రోజులు వున్నాడు. కూతురి కొడుకులను ఇక్కడికి రప్పించుకున్నాడు.కూతురి కొడుకులకు, మా పిల్లలకు హైదరాబాద్ అంతా చూపించాడు. లోకల్ ట్రెయిన్‌లో ఎక్కించి తిప్పాడు.

ఓ రోజు ఊరికని సాయంత్రం ఆరు గంటలకు బయలుదేరాడు బైక్ మీద. నేను, మా ఆవిడ వద్దని చెప్పినా వినలేదు. అర్ధరాత్రి వరకు వూరికి వెళ్లి మా ఆవిడను, పిల్లలను చూసి వచ్చేస్తానన్నాడు. తెల్లారేసరికి మాకే చావు వార్త చేరింది. సూర్యాపేట వద్ద వున్న బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో బైక్ మీంచి నేరుగా బ్రిడ్జి అవతల పడిపోయాడట. అక్కడికక్కడే మరణించాడని సమాచారం. శవాన్ని ఊరికి తీసికెళ్లారు. నేను, మా ఆవిడ ఊరికి వెళ్లాం. నాకెందుకో గిల్టీగా వుంది. ఊరి జనంతో పాటు పక్క గ్రామాల ప్రజలు కూడా రావడంతో ఊరు క్రిక్కిరిసిపోయింది. సాయంత్రం శవయాత్ర బయలుదేరింది. ఆ వూరికి నేను వెళ్లడం ఇది రెండవసారి. శవాన్ని కదలనీయలేదు జనాలు.

ఆఖరుసారి ఆయన ముఖం చూస్తామంటూ జనాలు ఒక్కరొక్కరే గొడవ చేస్తుండడంతో కిలోమీటర్ దూరంలో వున్న స్మశానవాటికకు చేరుకోవడానికి నాలుగు గంటలు పట్టింది. ఆ రోజు తమ నాయకుడికి అంతిమ వీడ్కోలు చెప్తూ ప్రజలు పెట్టిన కంట తడి నా గుండెలో ఇప్పటికీ తడిగానే వుంది. ఆ తర్వాత పెద్దకర్మ రోజు వెళ్లాను. అప్పటికి నవ్వుతూ దళసరి కళ్లద్దాల నుంచి సూటిగా చూసే అతని ముఖంతో విగ్రహం తయారు చేసి ఊరి మధ్యలో ప్రతిష్టించారు.సభ కూడా జరిగింది. సభలో మాట్లాడినవారి మాటలు నాకు గుర్తులేవుగానీ అంతిరెడ్డిని గుర్తు చేసు కుంటూ భోజనాలు చేసిన ప్రజలు నాకు గుర్తున్నారు. ఇప్పటికీ ఆ విగ్రహం నన్ను ప్రశ్నిస్తున్నట్లే అనిపిస్తుంటుంది.

*(అంకిరెడ్డికి ప్రేమతో)*